Office : 9440815774

మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

వ్యవస్థాపకులు : డి.విజయ్‌కుమార్

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

APETL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక




ప్రచురణ : తిరుపతి - చిత్తూరు | సంపుటి : 02 | సంచిక : 264 | ఎడిటర్ : కే ఎల్ కృష్ణంరాజు | శుక్రవారం 9 అక్టోబర్ 2026 | పేజీలు : 4 | వెల : 2



## చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతాం

- సీఈసీ రాజీనామా చేయాల్సిందే'
- మోదీ, షాకు సద్బుద్ధి కలగాలని రాజ్‌ఘాట్ వద్ద ఇండీ నేతల ప్రార్థనలు
- రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించిన ఇండీ కూటమి నేతలు
- కన్నాట్‌ప్లేస్ నుంచి రాజ్‌ఘాట్‌కు ర్యాలీగా చేరుకున్న ఇండీ కూటమి నేతలు
- మోదీ, అమిత్ షాకు సద్బుద్ధి కలగాలని రాజ్‌ఘాట్ వద్ద నేతల ప్రార్థనలు

## మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత




- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలను చంద్రబాబు కొనసాగిస్తున్నారు
- పర్చూరు నియోజకవర్గంలో పర్యటించిన అనిత
- పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న హోంమంత్రి
- గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించడం శు భపరిణామమని వ్యాఖ్య

# గోదావరి పుష్కరాలకు ప్రత్యేక నిధులివ్వండి



- ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ
- రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక పరిస్థితిపై వివరణ
- దిల్లీలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురుతో సమావేశం
- దేశవ్యాప్తంగా రహదారుల నెట్‌వర్క్, పవర్ గ్రిడ్ వంటివి ఎన్డీయే ప్రభుత్వాల హయాంలోనే జరిగాయి
- ఇప్పుడు నదుల అనుసంధానం ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్తే వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుంది

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

దిల్లీలో రెండో రోజు సీఎం చంద్రబాబు వరుస భేటీలతో బిజీబిజీగా గడిపారు. ఈ క్రమంలోనే చంద్రబాబు, ప్రధాని నరేంద్ర మోదీతో సుమారు గంటన్నరపాటు సమావేశమయ్యారు. ప్రధాని నివాసం సెవన్ లోకకల్యాణ్ మార్గ్‌లో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా నదుల అనుసంధానంపై ఇరువురు చర్చించారు. పోలవరం ప్రాజెక్ట్ తాజా నివేదికతో పాటు గోదావరి కావేరి నదుల అనుసంధానం వల్ల కలిగే లాభాలను మోదీకి ముఖ్యమంత్రి వివరించారు. ఈ అనుసంధానం జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు నీరు సమృద్ధిగా అందుతుందని చెప్పారు. దేశవ్యాప్తంగా రహదారుల నెట్‌వర్క్, పవర్ గ్రిడ్ వంటివి ఎన్డీయే ప్రభుత్వాల హయాంలోనే జరిగాయని మోదీకి చంద్రబాబు వివరించారు. ఇప్పుడు నదుల అనుసంధానం ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్తే వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని - మిగతా3లో

## దేశం 5జీ-రీచ్‌అవుట్ భవిష్యత్తు వైపు పయనిస్తోంది



- టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకే 'డిజిటల్ ఇండియా'
- డిజిటల్ ఇండియా అనేది టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తెచ్చే దిశగా జరిగిన ప్రయత్నమే
- ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో మోదీ ప్రసంగించారు.
- "డిజిటల్ అంతరం రూపంలో దేశం పెద్ద సవాలును ఎదుర్కొంటోంది
- గత 10-12 ఏళ్లుగా మొబైల్ ఫోన్ ఆధునిక సమాచార సాధనంగానే కాకుండా, సుపరిపాలనకు ఒక ముఖ్య సాధనంగా కూడా ఆవిర్భవించింది
- మొబైల్ ఫోన్ డిజిటల్ ఇండియా దార్శనికతకు కేంద్ర బిందువు



## సీఈసీ, కమిషనర్ల నియామకాలు రద్దు చేయాలి.. సుప్రీంకోర్టులో పిటిషన్

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నియామకాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్
- ఇద్దరు కమిషనర్ల నియామకం, 2023 చట్టంపైనా పిటిషన్‌లో అభ్యంతరం
- సెలక్షన్ కమిటీ నుంచి సీజేఐని తొలగించడాన్ని ప్రశ్నించిన పిటిషనర్
- సీఈసీ రాజీనామా కోరుతూ దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనలు

## 'బిల్డ్ ఎపి' మా ప్రభుత్వ నినాదం

- సీఐఐతో 3 దశాబ్దాలుగా అనుబంధం
- దిల్లీ సీఐఐ సదస్సులో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- డిజిటల్ మౌలిక సదుపాయాల విషయంలో ఇండియా నంబర్ 1గా ఉంది
- భారత్‌లో సింగిల్ పవర్ గ్రిడ్ ఉందని, అమెరికాలో కూడా ఇది లేదు
- ఐటీ కేంద్రంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేశా
- నేను తీసుకున్న చర్యల వల్ల ఇప్పుడు తెలంగాణ తలసరి ఆదాయంలో నంబర్ 1గా ఉంది




**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

విశాఖలో నవంబర్‌లో జరగనున్న సీఐఐ సదస్సులోనే ఎస్క్రో ఖాతాను ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిన పారిశ్రామికవేత్తలందరికీ ఈ ఖాతా నుంచే నేరుగా రాయితీలు, ప్రోత్సాహకాలను చెల్లిస్తామని స్పష్టం చేశారు. గతేడాది నిర్వహించిన సదస్సులో ఈ హామీ ఇచ్చామని గుర్తు చేసిన చంద్రబాబు ఏడాదిలోనే ఖాతాను ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. విశాఖలో నవంబర్‌లో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు సన్నాహకంగా దిల్లీలో ఏర్పాటు చేసిన సీఐఐ సదస్సులో చంద్రబాబు మాట్లాడారు. సీఐఐతో తనకు మూడు దశాబ్దాలుగా అనుబంధం ఉన్నట్లు గుర్తు - మిగతా3లో



## పార్టీ కంటే ఎవరూ గొప్ప కాదు

- అందరూ కట్టుబడి పని చేయాలి
- ఐటీడీపీని మరింత బలోపేతం చేయాలని లోకేశ్ దిశానిర్దేశం
- ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఐటీడీపీని సాంకేతికంగా బలోపేతం చేయాలి
- వైఎస్సార్సీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలి

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

ఐటీడీపీలో వ్యక్తుల కంటే వ్యవస్థకే ప్రాధాన్యత ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఇవాళ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఐటీడీపీపై నిర్వహించిన సమీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థను మరింత బలోపేతం చేసేందుకు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని - మిగతా3లో



## సుప్రీంకోర్టు క్షమాగుణం వల్లే దేశంలో నేరాలు

- జస్టిస్ దీపాంకర్ దత్తా
- దేశంలో పెరిగిపోతున్న నేరాల గురించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- గతంలో హత్య కేసుల్లో శిక్షలు 'అరుదైన వాటిలో అత్యంత అరుదైన' సిద్ధాంతం ఆధారంగా ఉండేది
- 'క్షమా గుణానికి ఎక్కడో ఒక చోట ఎండ్ కార్డ్ పడాలి

## బ్యాలెట్ పేపర్ ద్వారానే స్థానిక ఎన్నికలు

- స్థానిక సంస్థల ఏర్పాట్లపై అధికారులతో ఎస్ఈసీ వీడియో కాన్ఫరెన్స్
- స్థానిక సంస్థల ఎన్నికలకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉంది
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా స్పష్టం
- ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి సిద్ధమైన ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా స్థానిక ఎన్నికలు



# న్యాయ సేవలకు సహకరిస్తా



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 08:**
శ్రీకాళహస్తి: జనసేన పార్టీ నాయకులు మిద్దెల హరి, సత్రవాడ ప్రవీణ్ ప్రముఖ క్రిమినల్ న్యాయవాది సాయిరాం విప్పరపల్లిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయ వాదిగా ఆయన అందిస్తున్న సేవలను అభినందించారు.జనసేన పార్టీ డా. బి.ఆర్.అంబేద్కర్ లీగల్ సెల్‌కు అవసరమైన న్యాయ సేవలు, న్యాయపరమైన మార్గదర్శకత్వం అందించాలని వారు సాయిరాం విప్పరపల్లిని కోరారు. వారి విజ్ఞప్తికి స్పందించిన ఆయన లీగల్ సెల్ ద్వారా అవసరమైన న్యాయ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థినికి సన్మానం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 08:**
శ్రీకాళహస్తి బాబు అగ్రహారంలోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో మూడో తరగతి చదువుతున్న ఎం. ఇషిక జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించిన సందర్భంగా నవభారత్ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇషికతో పాటు ఆమెకు కరాటేలో శిక్షణ అందించిన మాస్టర్ ఆర్. సంపత్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నవభారత్ యువజన సంఘం అధ్యక్షుడు గరిక పాటి రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కరాటే వంటి ఆత్మరక్షణ విద్యలను నేర్చుకోవా లని సూచించారు. కరాటే వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం పెంపొందు తుందని, ఆపద సమయంలో ఆత్మవిశ్వాసంతో పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యం కలుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది గుమ్మల రాజేశ్వరరావు, రచయిత గంగపుత్ర గాంధీ, ఇషిక తాత బాబు, ప్రసన్న ఆచారి, పాఠశాల సిబ్బంది అరుణ, సరిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యంపై అవగాహన అవసరం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 08:**
శ్రీకాళహస్తి: ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని మానసిక వికలాంగుల పాఠశాలలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎం ఈఓ-2 బాలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా న్యాయవాదులు రాజేశ్వర రావు, అరుణ్, ప్రజ్ఞశ్రీ మాట్లాడుతూ మానసిక ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. పని ఒత్తిడి, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, ఒంటరితనం తదితర కారణాలతో మానసిక ఒత్తిడికి గురయ్యే వారు సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా కుటుంబ సభ్యులు, నిపుణులతో మాట్లాడాలని సూచించారు. మానసిక సమస్యలకు కూడా చికిత్స పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్టు మోహన్, అధ్యాపకుడు జనార్ధన్, పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## జనన, మరణ ధృవీకరణ పత్రాల కొత్త నిబంధనలపై స్పష్టత ఏది?

**కోర్టులకు మార్గదర్శకాలు అందక ప్రజలకు ఇబ్బందులు**

**మాజీ కౌన్సిలర్, అడ్వకేట్ కంఠా ఉదయ్‌కుమార్**

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 08:**



శ్రీకాళహస్తి రాష్ట్రంలో అక్టోబర్ 1, 2026 నుంచి అమల్లోకి వచ్చిన జనన, మరణాల నమో దు నూతన నిబంధనలపై స్పష్టత లేకపోవడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని శ్రీకాళహస్తి 14వ వార్డు మాజీ మున్సిపల్ కౌన్సిలర్, అడ్వకేట్ కంఠా ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్, అడ్వకేట్ కంఠా ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ కొత్త నిబంధనల ప్రకారం రెండేళ్లు దాటిన జనన, మరణాల నమోదుకు ఫస్ట్‌క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు ఆదేశాలు అవసరమని ప్రభుత్వం పేర్కొంటున్న ప్పటికీ, ఈ ప్రక్రియకు సంబంధించి కోర్టులకు స్పష్టమైన మార్గదర్శకాలు, పూర్తిస్థాయి విధివి ధానాలు అందలేదని తెలిపారు.దీంతో జనన, మరణ ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకునే ప్రజలు మున్సిపల్, పంచాయతీ కార్యాలయాలు, కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికారులు కూడా స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడంతో దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.జనన, మరణ ధృవీకరణ పత్రాలు విద్యార్థుల పాఠశాల ప్రవేశాలు, పాస్‌పోర్ట్, ఆస్తి వ్యవహారాలు, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు కీలకమైన పత్రాలని ఆయన పేర్కొన్నారు. నూతన నిబంధనల అమలుకు ముందే కోర్టులు, సంబంధిత అధికారులకు స్పష్టమైన విధివిధానాలు అందించి ఉంటే ప్రజలకు ఈ ఇబ్బందులు తలెత్తేవి కాదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులకు అవసరమైన నిబంధనలు, మార్గదర్శకాలు, పూర్తి విధివిధానాలను అందించాలని కంఠా ఉదయ్‌కుమార్ డిమాండ్ చేశారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# శ్రీకాళహస్తిలో ఘనంగా అంగన్‌వాడీ ఉత్సవం

**గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం - తల్లి, బిడ్డల సంరక్షణపై అవగాహన సదస్సు**

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 08:**
శ్రీకాళహస్తి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా శ్రీకాళహస్తి పురపాలక సంఘం కార్యాలయంలో గురువారం అంగన్‌వాడీ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి (సీడీపీఓ) శాంతి దుర్గా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికా హార స్టాళ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సిబ్బంది ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సాంప్రదాయబద్ధంగా పసుపు, కుంకుమలు



అందించి సత్కరించారు. అనంతరం ఉత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీడీపీఓ శాంతి దుర్గా మాట్లాడుతూ గర్భిణుల ఆరోగ్యం, పౌష్టికాహారం, తల్లి-బిడ్డల సంరక్షణపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమన్నారు. గర్భ ధారణ సమయంలో మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,



సమతుల్య పౌష్టికాహారం ప్రాధాన్యతను వివరించారు. గర్భి ణులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించు కోవాలని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అంగన్‌వాడీ కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో రూ.72 లక్షల ఆరోగ్యశ్రీ నిధుల గోల్‌మాల్

**స్పెషల్ ఆడిట్‌లో అక్రమాలు నిర్ధారణ రూ.22 లక్షలు రికవరీ: ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి**



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 08:**
శ్రీకాళహస్తి శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ నిధుల దుర్వినియోగంపై విజయవాడకు చెందిన స్పెషల్ ఆడిట్ కమిటీ సమగ్ర విచారణ పూర్తి చేసి, నివేదికను ఉన్నతాధి కారులకు అందజేసిందని స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి తెలిపారు. గత ఆగస్టు 28న ఆసుపత్రికి వచ్చిన స్పెషల్ ఆడిట్ బృందం సంబంధిత రికార్డులను పరిశీలించి, ఆరోగ్యశ్రీ నిధులకు సంబంధించి అవకతవకలను గుర్తించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆసుపత్రిలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన లక్ష్మీ ప్రసన్న సుమారు రూ.72 లక్షల ఆరోగ్యశ్రీ నిధులను దుర్వినియోగం చేసినట్లు విచారణలో వెల్లడైందని తెలిపారు. దుర్వినియోగమైన మొత్తంలో ఇప్పటికే రూ.22 లక్షలను సదరు ఉద్యోగి నుంచి రికవరీ చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. మిగిలిన రూ.50 లక్షల రికవరీకి సంబంధించి శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. ఈ ఆర్థిక వ్యవహారా లకు ఆసుపత్రిలోని వైద్యులకు ఎలాంటి సంబంధం లేదని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు. నిజానిజాలను తెలుసుకోకుండా వైద్యులు, ఆసుపత్రి యాజమాన్యంపై అసత్య వార్తలు ప్రచురించే వారిపై చట్టపరమైన చర్యలు, పరువు నష్టం దావా వేసేందుకు వైద్యులు సిద్ధమవు తున్నారని తెలిపారు. ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టించిన వారిపై విచారణ ఆధారంగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## శాంతీపురం మండలంలో పోలింగ్ కేంద్రాల పరిశీలన

**ఏఎస్పి బొద్దు హేమంత్ ఐపీఎస్**



**శాంతీపురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్,అక్టోబర్ 08:**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కుప్పం ఏఎస్పి బొద్దు హేమంత్ బుధవారం శాంతీపురం మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, మౌలిక వసతులు, ప్రవేశ-- నిష్క్రమణ మార్గాలు, పార్కింగ్ తదితర అంశాల ను పరిశీలించారు. ఎన్నికల సమయంలో ఎలా ంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కోకుం డా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచా లని అధికారులకు సూచించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐమల్లేష్‌యాదవ్,రాళ్లబూదుగూరు ఎస్‌ఐ ఐ.నరేష్, మండలపరిషత్ అధికారులు పాల్గొన్నారు.

## చిత్తూరు ఎక్స్‌ప్రెస్ వార్తకు స్పందన

### రాజీవ్ నగర్ కాలనీ సమస్యలకు పరిష్కారం

**వీధిలైట్లు వెలిగేలా చర్యలు.. నీటి సరఫరా క్రమబద్ధీకరణ**

**పలమనేరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 08:**



పలమనేరు మండలం మొరుం పంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీలో వీధిలైట్లు, తాగునీటి సమస్యలపై చిత్తూరు ఎక్స్‌ప్రెస్‌లో ప్రచురితమైన కథనానికి అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించారు. కాలనీలో పనిచేయని వీధిలైట్లను మరమ్మతులు చేయడంతో పాటు, తాగునీటి సరఫరాను క్రమబద్ధీకరిం చేలా చర్యలు చేపట్టారు. గత కొంతకాలంగా వీధిలైట్లు సక్రమంగా పనిచేయక రాత్రి వేళల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తాగునీరు సకాలంలో అందక అవస్థలు పడుతున్నామని కాలనీ వాసులు పేర్కొన్నారు. సమస్యలను అధికారులు, ప్రజాప్రతి నిధుల దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి వీధిలైట్లను పునరుద్ధరించడంతో పాటు నీటి సరఫరాను మెరుగుపరిచే చర్యలు చేపట్టారు. సమస్యలపై స్పందించి తక్షణ చర్యలు చేపట్టిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు రాజీవ్ నగర్ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ కాలనీలో మౌలిక వసతుల సమస్యలపై దృష్టి సారించాలని కోరారు.

## భారత ప్రజాస్వామ్యానికి నల్ల దినం

**హిందూపురంలో కాంగ్రెస్ శ్రేణుల నిరసన**



**హిందూపురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 08:**
ఢిల్లీలో ఇండియా కూటమి ఎంపీల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం హిందూపురంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ ఎన్. రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తదితర ప్రజాప్రతినిధుల పట్ల పోలీసుల చర్యలను కాంగ్రెస్ నాయకులు ఖండించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఈ రోజును 'నల్లదినం'గా ప్రకటించింది. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్, కేటి శ్రీధర్, కోటా సత్యం, కాలువ హరిత, అమాను ల్లా, శ్యామ్ కిరణ్‌తో పాటు కాంగ్రెస్, ఇండియా కూటమినాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ముగిసిన అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మహోత్సవాలు



**హిందూపురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 08:**
హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మహోత్సవాల సంద ర్భంగా గురువారం గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. 13వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో సకాలంలో సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని సూచించారు. ఈ సందర్భంగా పిల్లలకు పౌష్టికాహారం అందించడం, పరిశుభ్రత పాటించడం, సమతుల్య ఆహారం తీసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీడీపీఓ ఎస్. వరలక్ష్మి, సూపర్‌వైజర్ కే. శాంతి, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## బీఐటీ చైర్మన్ చంద్ర మోహన్ జన్మదిన వేడుకలు

**హిందూపురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్,అక్టోబర్ 08:**



బీఐటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చైర్మన్ డా.పి.చంద్ర మోహన్ జన్మదిన వేడుకలను కళాశాల ఆవరణలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకు లు, సిబ్బంది, విద్యార్థులు ఆయనకు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఆచార్య అజిత్ కుమార్, డా.వై.శివరామ ప్రసాద్, డా.ఎ.రమేష్ తదితరులు చంద్ర మోహన్ సంస్థ అభివృద్ధికి చేస్తున్న కృషిని, సామాజిక సేవా కార్యక్రమాలను అభినందించారు. విద్యార్థులు లక్ష్యసాధనకు కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించా రు. జన్మదిన వేడుకల సందర్భంగా విద్యార్థులు, సిబ్బంది వృద్ధాశ్రమాలు, ప్రభుత్వ ఆసుప త్రులను సందర్శించి ఆహారం, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్ర మోహన్ మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. బీఐటీ సిల్వర్ జూబ్లీ వేడుకల విజయవంతం సంస్థ కుటుంబం సమష్టి కృషికి నిదర్శనమని పేర్కొని, భవిష్యత్తులోనూ సంస్థ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఉచిత విద్యా సేవలకు పురస్కారం

**వేసవిబడి నిర్వాహకులు మార్గదర్శి మాళప్పకు సన్మానం**

**హిందూపురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 08:**




పేద విద్యార్థులకు ఉచిత విద్యా సేవలు అందిస్తున్న మార్గదర్శి విద్యానికేతన్ నిర్వాహకులు మార్గదర్శి మాళప్పకు గురువారం పురస్కారం అందజేశారు. హిందూపురం త్యాగరాజు నగర్‌లో గత 28 ఏళ్లుగా వేసవి సెలవుల్లో పేద విద్యార్థులకు ఉచిత వేసవిబడి నిర్వహిస్తూ విద్యాసేవలు అందిస్తున్నందుకు గుర్తింపుగా బీఐటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చైర్మన్ డా.పి.చంద్ర మోహన్ చేతుల మీదుగా ఆయన పురస్కారం స్వీకరించారు. ఈ సందర్భంగా చంద్ర మోహన్, ప్రిన్సి పాల్ డా.ఎ.రమేష్ తదితరులు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్న మాళప్ప దంపతుల సేవలు అభినందనీయ మన్నా రు. అనంతరం మాళప్ప, చంద్ర మోహన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆచార్య అజిత్ కుమార్, డా. వై. శివరామ ప్రసాద్, అధ్యా పకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APETL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# గోదావరి పుష్కరాలకు ప్రత్యేక నిధులివ్వండి

-మొదటిపేజీ తరువాయి



తెలిపారు. అదేవిధంగా ఏపీలో అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక పరిస్థితిపై ప్రధానికి సీఎం తెలియజేశారు. వచ్చే ఏడాది జరిగే గోదావరి పుష్కరాల కోసం చేపట్టిన అభివృద్ధి పనులకు ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఎల్‌నినో ప్రభావంతో ఏపీలో 53 శాతం లోటు వర్షపాతం నమోదైందని ఇది వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపిందని చంద్రబాబు పేర్కొన్నారు. కరవు నష్టాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించారు. అలాగే మదనపల్లెలో ప్రారంభించిన గ్లోబల్ హార్టికల్చర్ హబ్ లక్ష్యాలను కూడా ప్రధానికి చెప్పారు. విశాఖకు మెట్రోను మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వాధినేతగా 25 ఏళ్ల ప్రస్థానంపై ప్రధానికి సీఎం శుభాకాంక్షలు తెలిపారు. దేశ సేవలో అరుదైన ఘనత సాధించిన మోదీ సేవలను కొనియాడారు. సీఎం, పీఎంగా స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని చూపారన్నారు. క్రమశిక్షణ, నిబద్ధతతో దేశానికి సేవలు అందించారని ప్రశంసించారు. అనంతరం విజయవాడ ఉత్సవ్ ఆహ్వాన పత్రికను మోదీకి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అందించారు.

అంతకుముందు చంద్రబాబు, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న వివిధ అంశాలపై చర్చించారు. గోదావరి–కావేరి నదుల అనుసంధానంపై దక్షిణాది రాష్ట్రాల జోనల్ కౌన్సిల్ సమావేశంలో చర్చించామన్న సీఎం ఆ అంశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు చొరవ తీసుకోవాలని అమిత్? షాను విజ్ఞప్తి చేశారు.

### నిధుల కొరత రాకుండా చూడండి

కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను చంద్రబాబు కలిశారు. రూ.30,000ల కోట్లతో చేపట్టిన జల్‌జీవన్ మిషన్–అమరజీవి జలధార పనుల వివరాలను అందజేశారు. పోలవరం పనుల పురోగతిపై ఇరువురు నేతలు సమీక్షించారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం నిర్మాణం పూర్తి చేసి, జాతికి అంకితం చేసేలా పనులు వేగంగా జరుగుతున్నాయని సీఎం పేర్కొన్నారు. పోలవరం నిర్మాణానికి ఎలాంటి నిధుల కొరత రాకుండా చూడాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. ఏపీలో 95 లక్షల గ్రామీణ కుటుంబాల్లో 62 లక్షల మంది ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయని సీఆర్? పాటిల్?కు చంద్రబాబు వివరించారు. తాజాగా 27 లక్షల గ్రామీణ కుటుంబాలకు మంచినీటి కనెక్షన్లు అందించేలా జేజేఎం–అమరజీవి జలధార పనులకు శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. అత్యంత ప్రాధాన్యతతో చేపట్టిన పనులకు నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేసేలా చూడాలని కోరారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఐదు నదుల అనుసంధానం పైనా చర్చించారు.

కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయిన చంద్రబాబు అమరావతి ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. 189 కిలోమీటర్ల పొడవైన ఓఆర్?ఆర్? అమరావతి, విజయవాడ పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న రవాణా అవసరాలకు అనుగుణంగా అత్యంత కీలకమని చంద్రబాబు వివరించారు. రాష్ట్ర తీర ప్రాంత అభివృద్ధితో పాటు కనెక్టివిటీ పెంచేందుకు దోహదపడే బీచ్ రోడ్డు ప్రాజెక్టుపైనా దృష్టి సారించాలన్నారు. తీరప్రాంతంలోని నగరాలు, పర్యాటక ప్రాంతాలు, పోర్టులు, పారిశ్రామిక కేంద్రాల మధ్య మెరుగైన అనుసంధానం కల్పించేందుకు బీచ్ రోడ్ ఉపయోగపడుతుందని అమిత్? షాకు చంద్రబాబు వివరించారు. పోలవరం ప్రాజెక్టు వద్ద ఎడమ, కుడి గట్లను కలిపేలా ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ప్రాజెక్టుకు అనుబంధంగా అవసరమైన రహదారి, వంతెనల నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో సమావేశమైన సీఎం పోర్టుల అభివృద్ధికి 20,378 ఎకరాల ఉప్పు భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. ఏపీలోని వాణిజ్య పంటలకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# బ్యాలెట్ పేపర్ ద్వారానే స్థానిక సంస్థల ఎన్నికలు

ఏపీలో స్థానిక ఎన్నికల ముందస్తు ఏర్పాట్లు, సంసిద్ధతపై విజయవాడలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా, కార్యదర్శి డా. మల్లికార్జున్, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ, మున్సిపల్ పరిపాలన శాఖ కమిషనర్ డైరెక్టర్ సంపత్‌కుమార్‌తో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, నగర పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపైనే ప్రధానంగా చర్చించినట్లు పునేఠా తెలిపారు. సున్నితమైన ప్రాంతాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పటిష్ఠ చర్యలు ఉండాలని ఆదేశించారు.

ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి సిద్ధమైన ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. బ్యాలెట్ పేపర్ ద్వారానే ఇవి జరుగుతాయని చెప్పారు. ఇప్పటికే అవసరమైన బ్యాలెట్ బాక్సులను స్థానిక సంస్థల వారీగా సిద్ధం చేశామన్నారు.



ఇందుకోసం రెండు నెలలుగా అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. బ్యాలెట్ ముద్రణకు ప్రింటింగ్ ప్రెస్‌ను ఫైనల్ చేస్తామని అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు.

సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులపై తీర్పు మేరకు ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయగానే ఎన్నికలను విడతల వారీగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ అనేది పంచాయతీరాజ్, మున్సిపల్? యాక్ట్? ప్రకారం 15 రోజుల వ్యవధిలో పూర్తి చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ మేరకు అధికారులంతా సిద్ధంగా ఉన్నారని అనిల్ చంద్ర పునేఠా తెలియజేశారు.

"ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి సిద్ధమైన ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తాం. బ్యాలెట్ పేపర్ ద్వారానే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి. అవసరమైన బ్యాలెట్ బాక్సులను ఇప్పటికే స్థానిక సంస్థల వారీగా సిద్ధం చేశాం. రెండు నెలలుగా అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తున్నాం. ఎన్నికలకు అధికారులంతా సిద్ధంగా ఉన్నారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఎన్నికల నిర్వహణకు సిద్ధం." – అనిల్ చంద్ర పునేఠా, రాష్ట్ర ఎన్నికల కమిషనర్

# కాసులు కురిపిస్తున్న మొగలి పువ్వులు

**శ్రీకాకుళం :** కాకుళం జిల్లాలో రైతులు వినూత్నంగా మొగలి సాగు చేస్తున్నారు. మొగలి మొక్కల్ని నాటి పుష్పాలతో లాభాలు పొందుతున్నారు. మొగలి పుష్పాల నుంచి తీసిన ఆయిల్‌తో భారీగా ఆదాయం వస్తోంది. మొగలి పువ్వుల నుంచి తీసిన ఆయిల్ లీటర్ రూ.2.50 లక్షలు పలకుతోంది.. సీజన్‌లో అంతకుమించి కూడా డిమాండ్ ఉంటోంది. ఈ ఆయిల్‌ను ఇతర రాష్ట్రాలు, విదేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నారు. మొగలి పువ్వుల గురించి మనం వినే ఉంటాం.. కొంతమంది ఇళ్ల దగ్గర ఈ మొగలి చెట్లను పెంచుతుంటారు. రైతులు పొలాలు, కాలువ గట్లపై కూడా పెంచుతారు. తీర ప్రాంతాల్లో ఉండే భూములకు ఈ మొగలి చెట్లు ఎత్తుగా, దట్టంగా పెరిగి రక్షణ గోడగా నిలుస్తాయి. అలాంటి మొగలి చెట్లు శ్రీకాకుళం జిల్లాలో రైతులకు ఆదాయాన్ని తెస్తున్నాయి.. పలు మండలాల్లో దాదాపు 6 వేల హెక్టార్లలో మొగలిని సాగు చేస్తున్నారు. ఈ మొగలి పువ్వుల్ని ఎగుమతి చేసి ఆదాయాన్ని పొందుతున్నారు. ఇక్కడి నుంచి మొగలి పువ్వులు విదేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నారు.ఒక్క కొమ్మ నాటితే ఏడాదిలోగా పిలకలువేస్తూ కంచెగా మారుతుంది. అలాగే ఈ చెట్లకు తెగుళ్లు కూడా రావు.. చుక్కనీరూ అవసరం లేదు. ఏడాదిలో ఒక్కో మొగలి చెట్టు నుంచి నాలుగు నెలల పాటు వెయ్యి పూల వరకు వస్తాయి. మొగలి పువ్వును రైతులు దాదాపు రూ.14 నుంచి 16 వరకు విక్రయిస్తున్నారు. అదే సీజన్‌లో అయితే ఈ ధర ఎక్కువగా ఉంటుంది. జులై, ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో ఈ పూలకు డిమాండ్ ఉంటుంది. అంతేకాదు శ్రీకాకుళం జిల్లాలో ఈ మొగలి పువ్వుల నుంచి



అత్తరు తయారు చేసే పరిశ్రమలు కూడా ఉన్నాయి. అక్కడ ఇత్తడి పాత్రల్లో ఈ మొగలి పువ్వులను వేసి వేడి చేస్తారు.. అనంతరం అందులో నుంచి వచ్చే ఆవిరినిమరో పాత్రలోకి వెళ్లేలా చూస్తారు. అక్కడ చల్లబడిన నూనెను మరో పాత్రలో నిల్వ చేస్తారు.ఈ నూనె సీజన్‌ను బట్టి లీటర్ రూ.2.50 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు పలుకుతుంది. శ్రీకాకుళం జిల్లా నుంచి ఈ నూనెను చైనా, రష్యా, అమెరికా వంటి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తారు. కాన్పూర్, భువనేశ్వర్, జైపూర్, కోల్‌కతా వ్యాపారులు కూడా ఈ ద్రావణాన్ని కొనుగోలు చేస్తారు. ఈ ద్రావణం ఒక లీటరు సేకరించాలంటే.. దాదాపు 20వేల మొగలి పువ్వులు కావాలి. ఈ ద్రావణాన్ని కాస్మెటిక్స్, ఔషధాల్లో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. అంతేకాదు కీళ్ల సంబంధిత వాత నొప్పులు తగ్గిస్తుందని చెబుతుంటారు. ఈ మొగలి పువ్వుల నుంచి తీసే ద్రావణాన్ని ఒడిశాలోని అగర్‌బత్తీల తయారీకి కూడా పంపిస్తుంటారు. ఈ మొగలి సాగు కూడా వ్యవసాయ అనుబంధంగా ఉందని.. తమకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తే బావుంటుందని రైతులు కోరుతున్నారు.వాస్తవానికి సముద్ర తీర ప్రాంతాలతో పాటుగా కొబ్బరి, జీడిమామిడి తోటలకు రైతులు కంచెలా ఈ మొగలి మొక్కల్ని పెంచుతుంటారు. పొలం గట్లపై, కాలవ గట్లపై కనిపించే ఈ మొగలి చెట్లు ఇప్పుడు రైతులకు ఆదాయాన్ని తీసుకొచ్చేవిగా మారాయి. కొంతమంది రైతులు కొబ్బరి తోటలతో నష్టాలు వచ్చాయని.. వాటిని తొలగించి మొగలి మొక్కల్ని నాటుతున్నారు. ఈ పుష్పాల ద్వారా ఆదాయాన్ని పొందుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో రైతులు మాత్రమే కాదు మరికొన్ని చోట్ల కూడా కొంతమంది మొగలి సాగుకు సిద్ధమవుతున్నారు.

# నెల్లూరు మేయర్ అభ్యర్థి ఖరారు...

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల సమరానికి సంబంధించి అధికారిక నోటిఫికేషన్, రిజర్వేషన్ల ప్రక్రియ ఇంకా కొలిక్కి రాకముందే.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ అభ్యర్థిగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ ఆనం విజయ్‌కుమార్ రెడ్డి పేరును పార్టీ తరఫున అధికారికంగా ఖరారు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి వైసీపీ ప్రకటించిన మొట్టమొదటి మేయర్ అభ్యర్థి ఆనమే.అనం కుటుంబంలో చాలా కాలం క్రితమే చీలిక వచ్చింది. ఆనం విజయ్ కుమార్ రెడ్డితో ఇతర సోదరులకు సంబంధాల్లేవు. విజయ్‌కుమార్ రెడ్డి చాలాకాలంగా పార్టీలోనే కొనసాగుతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల వేళ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టీడీపీలోకి ఫిరాయించడంతో, నెల్లూరు రూరల్ బాధ్యతలను జగన్ ఆయనకే అప్పగించారు. అటు ఆనం విజయ్‌కుమార్ రెడ్డి సతీమణి అరుణమ్మ గతంలో నెల్లూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా పనిచేశారు. ఆనం కుటుంబానికి నగరంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పాత పరిచయాలు, బలమైన క్యాడర్ బలం కార్పొరేషన్ పోరులో పార్టీకి ఉపయోగపడుతుందన్న లెక్కలతోనే జగన్ ఈ ముందస్తు ప్రకటన చేసినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.నెల్లూరు వైసీపీలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఆదాల ప్రభాకర్ రెడ్డి, కాకాని గోవర్ధన్ రెడ్డి వర్గాల మధ్య సమన్వయం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో జగన్ ఎవరి వాదన వినకుండా ఆనం విజయ్ కుమార్ ను మేయర్ అభ్యర్థిగా ప్రకటించడం పట్ల నగరంలోని ఇతర వర్గాల ఆశావహులు, ద్వితీయ శ్రేణి నేతలు ఏ మేరకు సహకరిస్తారనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. టీడీపీ తరఫున నెల్లూరు నగరంలో మంత్రి నారాయణ, రూరల్‌లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలు ఎమ్మెల్యేలుగా చక్రం తిప్పుతూ క్షేత్రస్థాయిలో తిరుగులేని పట్టు సాధించారు. ధీకార పక్షాన్ని ఎదుర్కోవడానికి అవసరమైన ఆర్థిక, అంగబలాన్ని సమకూర్చుకోవడం వైసీపీకి పెను సవాలే. అంతర్గత గ్రూపు విభేదాలను చక్కదిద్దకుండా, రిజర్వేషన్లు తేలకుండానే ముందస్తుగా విసిరిన ఈ మేయర్ పాచికతో జగన్ పార్టీ కేడర్‌ను ఎన్నికల సమరానికి సిద్ధం చేయగలరా లేక అసంతృప్తుల రూపంలో కొత్త తలనొప్పులు కొనితెచ్చుకున్నారా అన్నది వేచి చూడాలి.

## 'బిల్డ్ ఎపి' మా ప్రభుత్వ నినాదం

-మొదటిపేజీ తరువాయి

చేశారు. డిజిటల్ మౌలిక సదుపాయాల విషయంలో ఇండియా నంబర్ 1గా ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. భారత్‌లో సింగిల్ పవర్ గ్రిడ్ ఉందని, అమెరికాలో కూడా ఇది లేదని చెప్పారు. రోడ్ గ్రిడ్ విషయంలో భారత్ రెండో స్థానంలో ఉన్నట్లు చెప్పారు. "1895లో సీఐఐ కోల్‌కతాలో ఏర్పాటైంది. 1996 ప్రాంతంలో నేను సీఐఐని ప్రమోట్ చేశాను. 1990లో వచ్చిన ఐటీ విప్లవాన్ని నేను అందిపుచ్చుకున్నా. ఐటీ కేంద్రంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేశా. నేను తీసుకున్న చర్యల వల్ల ఇప్పుడు తెలంగాణ తలసరి ఆదాయంలో నంబర్ 1గా ఉంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారాం. పెట్టుబడిదారులు అనుమతి కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేదు. అంతా ఆన్‌లైన్‌లోనే. రియల్ టైమ్‌లో పరిష్కరించేలా చర్యలు చేపట్టాం. ఏపీలో డిజిటల్ హబ్, డేటా సెంటర్లు వస్తున్నాయి. ఇటీవలే రాయలసీమ ప్రాంతంలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టును ప్రారంభించాం" అని చంద్రబాబు తెలిపారు.

### పరిపాలనలో కృత్రిమ మేధస్సు

"రాష్ట్రంలో సముద్ర తీరాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు రచిస్తున్నాం. ప్రతి 50 కి.మీకు పోర్టు లేదా ఫిషింగ్ హార్బర్ ఉండేలా ప్లాన్ చేస్తున్నాం. పోర్టుల అనుసంధానానికి, కారిడార్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నాం. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేశాం. పుట్టపర్తిలో డిఫెన్స్, ఏరోస్పేస్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశాం. అతిపెద్ద రక్షణ తయారీ కేంద్రానికి రాష్ట్రంలో అడుగులు పడ్డాయి. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా రంగాల్లో రాష్ట్రం నుంచి ఎగుమతులకు చర్యలు చేపట్టాం.

పరిపాలనలో సాంకేతికత, కృత్రిమ మేధస్సు జోడించి సేవలు వేగవంతం చేశాం. రియల్‌టైమ్ గవర్నెన్స్ సొసైటీతో సేవల వేగవంతానికి చర్యలు చేపట్టాం. దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ ప్రారంభానికి చర్యలు ప్రారంభించాం. అమరావతిని గ్లోబల్ టెక్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తున్నాం" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

"దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ ప్రారంభానికి చర్యలు ప్రారంభించాం. అమరావతిని గ్లోబల్ టెక్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేశాం. విశాఖను ప్రపంచంలోనే అత్యంత సుందరమైన నగరంగా తీర్చిద్దేలా ప్రణాళికలు. రాష్ట్రాభివృద్ధికి బిల్డ్ ఏపీ నినాదాన్ని ముందుకు తెచ్చాం. ప్రధాని మోదీ కాంక్షిస్తున్న 2047 నాటికి వికసిత్ భారత్ సాధ్యం. భారత్ అభివృద్ధి ఇప్పుడిప్పుడే మరింత వేగం పుంజుకుంది. మరో 15 ఏళ్లలో నూతన భారత్‌ను చూస్తాం. మోదీ నాయకత్వంలో ఇండియా గ్రోత్ అన్‌స్టాపబుల్. పెట్టుబడులతో రండి, ఫలాలు అందుకోండి." –

## పార్టీ కంటే ఎవరూ గొప్ప కాదు

-మొదటిపేజీ తరువాయి

లోకేశ్ చెప్పారు. వైఎస్సార్సీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలని లోకేశ్ పేర్కొన్నారు. ఐటీడీపీ కమిటీల నియామకాలను త్వరగా పూర్తి చేయడంతో పాటు సభ్యులందరినీ 'మై టీడీపీ యాప్'తో అనుసంధానించాలని సూచించారు. ఇతర పార్టీ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ సాంకేతికంగా ఐటీడీపీ మరింత బలోపేతం కావాలని లోకేశ్? దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో పల్లా శ్రీనివాసరావు, చింతకాయల విజయ్?తో పాటు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్స్‌తో లోకేశ్ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ఆవిర్భావం నుంచి సేవలందిస్తున్న సీనియర్ల అనుభవాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. పార్టీ లైన్‌కు కట్టుబడి ప్రతి నాయకుడు పని చేయాలని, సీనియర్ నేతలకైనా ఇదే వర్తిస్తుందని లోకేశ్ స్పష్టం చేశారు. చంద్రబాబును ఆదర్శంగా తీసుకుని ప్రతి నాయకుడు పనిచేయాలని సూచించారు. 50 వేల మంది నేతలకు శిక్షణ ఇవ్వడమే లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇప్పటివరకు 8300 మంది క్లస్టర్, బూత్ ఇంఛార్జ్?లకు శిక్షణ పూర్తైందని చెప్పారు. పనితీరు ఆధారంగానే నాయకులకు గుర్తింపని, ఇందులో సిఫార్సులు, పైరవీలకు తావులేదని లోకేశ్ స్పష్టం చేశారు. గ్రాస్‌రూట్ కేడర్‌కు పార్టీ కార్యక్రమాలను చేరువ చేసేందుకు ఏఐని వినియోగిస్తున్నట్లు చెప్పారు. అధునాతన టెక్నాలజీపై ప్రతి నాయకుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు. పార్టీ కేడర్ ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే చంద్రబాబు ఆలోచన అని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ కొనసాగింపునకు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. తొలిదశలో అవకాశం రానివారికి మలివిడతలో అవకాశం కల్పిస్తామని లోకేశ్ పేర్కొన్నారు.

## మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత

బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలో ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ఈరోజు పర్యటించారు. పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి ఆమె రూ.75 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు రూ.3 కోట్ల విలువైన స్త్రీ నిధి రుణాలను, పనిముట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అనిత మాట్లాడుతూ... రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్నా, ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించడం శుభపరిణామమని, దీని ద్వారా సుమారు 28 వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కలుగుతుందని వివరించారు. "గొడ్డలి పార్టీ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ ద్వారా 16 వేల ఉద్యోగాలను భర్తీ చేసింది" అని అనిత అన్నారు. రాష్ట్రంలో గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు 'ఈగల్ టీమ్స్' ఏర్పాటు చేశామని, మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## విజయసాయి గ్రౌండ్ వర్క్ సీరియస్ గానే ఉందే

**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుకు సిద్ధమవుతున్న మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి మరో కీలక ప్రకటన చేశారు. ఇప్పటివరకు ప్రజల ఎజెండాగా 15 అంశాలను ప్రకటించానని, ఈ నెల 8న తిరుపతిలో నిర్వహించనున్న తన నాలుగో ప్రెస్‌మీట్‌లో మరో ఐదు ప్రతిపాదనలను ప్రజల ముందుంచనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.కలియుగ దైవమైన తిరుమలేశ్వరుడి సన్నిధిలోని తిరుపతిని ఈ సమావేశానికి వేదికగా ఎంచుకున్నట్లు విజయసాయిరెడ్డి తెలిపారు. రాయలసీమ ఎదుర్కొంటున్న కరువు, ఎల్‌నినో ప్రభావం, ఉపాధి అవకాశాల కొరతతో జరుగుతున్న వలసలు వంటి అంశాలపై సమావేశంలో మాట్లాడనున్నట్లు పేర్కొన్నారు.అదే సమయంలో రాష్ట్ర రాజకీయాల్లో ఆధిపత్యం చెలాయిస్తున్న రెండు కుటుంబాలపై కూడా తన విమర్శలను కొనసాగించనున్నట్లు ఆయన సంకేతాలిచ్చారు. రాయలసీమ అభివృద్ధి, ప్రాంతీయ సమస్యలు, రాష్ట్ర రాజకీయాల్లో కుటుంబాల ప్రభావం వంటి అంశాలను ప్రస్తావించనున్నట్లు తెలిపారు. గతంలోనూ రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టులు, ఉపాధి, యువతకు అవకాశాలపై ఆయన పలు వ్యాఖ్యలు చేశారు.మన సంస్కృతి, భారతీయతపై జరుగుతున్న దాడుల అంశాన్ని కూడా తిరుపతి సమావేశంలో ప్రస్తావిస్తానని విజయసాయిరెడ్డి చెప్పారు. రాష్ట్రంలోనే ఒక వర్గం మైనార్టీగా మారిపోయే పరిస్థితి రాకుండా చూడాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, దీనికి సంబంధించి మరో ఐదు ప్రతిపాదనలను ప్రజల ముందు ఉంచుతానన్నారు. అయితే ఆ ఐదు ప్రతిపాదనలు ఏమిటన్నది ఆయన ఇంకా వెల్లడించలేదు. విజయసాయిరెడ్డి కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు ప్రక్రియను ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. విజయదశమి తర్వాత పార్టీని ప్రారంభించే దిశగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని గతంలో వెల్లడించారు. పార్టీ విధానాల్లో ప్రజల ఆదాయాన్ని పెంచడం, నిత్యావసరాల ధరలను తగ్గించడం, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, విద్యుత్–విద్య–ఉద్యోగాలకు ప్రాధాన్యం వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. యువతకు రాజకీయాల్లో పెద్దపీట వేస్తామని కూడా ప్రకటించారు.ఇప్పటివరకు విజయసాయిరెడ్డి విజయవాడ, అనంతపురం, విశాఖపట్నం తదితర ప్రాంతాల్లో తన రాజకీయ కార్యాచరణకు సంబంధించిన అంశాలను వెల్లడించారు. రాయలసీమ తర్వాత ఉత్తరాంధ్రకు కూడా ప్రాంతీయ అభివృద్ధి, నీటి సమస్యలు, వలసలు, పరిశ్రమలు వంటి అంశాలపై ఆయన ప్రత్యేక ప్రతిపాదనలు వెల్లడించారు. ఈ నేపథ్యంలో తిరుపతిలో జరగనున్న నాలుగో ప్రెస్‌మీట్‌లో విజయసాయిరెడ్డి ప్రకటించబోయే ఐదు కొత్త

## హిందూపురంలో బీజేపీ జెండా ఆవిష్కరణ

### కాంగ్రెస్, ఇతర పార్టీలపై బీజేపీ నేత పార్థసారథి విమర్శలు



**హిందూపురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 08:**
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పిలుపు మేరకు 'మన ఊరు-మన జెండా' కార్యక్రమంలో భాగంగా హిందూపురం లక్ష్మీపురం గాయత్రీ దేవస్థానం సమీపంలో గురువారం నూతన జెండా దిమ్మె ఏర్పాటు చేసి బీజేపీ జెండాను ఆవిష్కరించారు. సీనియర్ నాయకుడు బండి కిష్టప్ప జెండా ఆవిష్కరించగా, ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా బీజేపీ ఇన్‌చార్జి పి.డి. పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ పాలనకు ప్రజల మద్దతు కొనసాగుతోందని పేర్కొన్నారు. మోదీని రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్, ఇతర పార్టీలు చేస్తున్న విమర్శలకు ప్రజలు ఎన్నికల్లో తమ తీర్పు ద్వారా సమాధానం చెబుతున్నారని అన్నారు. ఆయా పార్టీల నాయకులు తమ విధానాలను మార్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు టి.కె. బాబు, జిల్లా నాయకులు తిరుమలేశ్, రమ్య, ఉదయ్ కుమార్, భారతి, అర్జున్ నాయక్, సీనియర్ నాయకులు నాగేష్ బాబు, వి. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర అవార్డుతో పలమనేరు మున్సిపాలిటీకి గుర్తింపు

### అధికారులు, సిబ్బందిని అభినందించిన ఎమ్మెల్యే అమర్



**పలమనేరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 08:**
పలమనేరు మున్సిపాలిటీకి స్వచ్ఛ ఆంధ్ర-2026 రాష్ట్రస్థాయి అవార్డు లభించడంపై ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి గురువారం మున్సిపల్ అధికారులు, సిబ్బందిని అభినందించారు. పారిశుద్ధ్యం, పరిశుభ్రత, ప్రజలకు మెరుగైన సేవలందించడంలో అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు చేసిన సమష్టి కృషికి ఈ అవార్డు గుర్తింపుగా నిలుస్తుందని పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో మెప్మా ఆధ్వర్యంలో టెర్రస్ గార్డెన్ విభాగంలో అవార్డు సాధించడంపైనా ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. అలాగే మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుడు వెంకటేష్ వ్యక్తిగతంగా అవార్డు పొందడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి గుర్తింపులు సాధించేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ లోకేష్ వర్మ, డీఈ సురేష్ బాబు, మేనేజర్ ఖాదర్ మొహిద్దీన్, ఏఈలు శిరీష, స్నేహ, టీపీఎస్ ఇందిరా, మెప్మా సీఎంఎం బాబా తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు రాజముద్రతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు

### రీ-సర్వేలో భూ రికార్డుల లోపాల సవరణ

**రేణిగుంట, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 08:**



రీ-సర్వే పూర్తయిన వెంకటపురం పంచాయతీ ఆర్. అగ్రహారం గ్రామంలో భూ రికార్డుల్లోని లోపాలను సరిచేసి అర్హులైన పట్టాదారులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రీ-సర్వే ద్వారా భూముల వివరాలను పక్కాగా నమోదు చేసి రికార్డుల్లోని తప్పులను సరిచేస్తున్నట్లు తెలిపారు. గతంలో వ్యక్తుల ఫొటోలతో ఉన్న పాసుపుస్తకాలను రద్దు చేసి, ముఖ్యమంత్రి ఫొటో లేకుండా రాజముద్రతో కూడిన ప్రభుత్వ పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. భూ రికార్డుల ప్రక్షాళనతో రైతులకు తమ భూములపై మరింత స్పష్టమైన హక్కులు, భరోసా కలుగుతుందని అన్నారు. గ్రామ సమస్యలపై అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే.. రెవెన్యూ, పోలీసు తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముని చంద్రారెడ్డి, మహబూబ్ బాషా,భాస్కర్,నాదమని రెడ్డి, కన్నారెడ్డి, నవాబు, కొరియర్ రవి, గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

### పనుల్లో జాప్యం సహించేది లేదు

### - నాణ్యతతో పూర్తి చేయాలి : ఎమ్మెల్యే అమర్నాథ రెడ్డి



**పలమనేరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 08:**
పలమనేరు నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా నాణ్య తా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఎమ్మెల్యే అమర్నాథ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం పలమనేరు ఎమ్మెల్యే కార్యాలయంలో మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారులు, అంగన్‌వాడీ కేంద్రాలు, హెల్త్ సెంటర్లు తదితర పనుల పురోగతిని పంచాయతీల వారీగా సమీక్షించారు. కొన్ని ప్రాంతాల్లో పనులు ఆశించిన స్థాయిలో సాగకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసి, వెంటనే పనులను వేగవంతం చేయాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయి లో పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్యలను వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో జాప్యం లేకుండా, ప్రభుత్వం కేటాయించిన నిధులు పూర్తిస్థాయిలో ప్రజా ప్రయోజనాలకు వినియోగిం చేలా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. సమావే శంలో పీఆర్ డీఈ మహేష్ కుమార్, పీఐయూ డీఈ జయప్రకాష్, మున్సిపల్ కమి షనర్ లోకేష్ వర్మ, డీఈ సురేష్ బాబు, పీఆర్ ఏఈలు విద్యాసాగర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన. - మొక్కల నాటకం



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 08:**
భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా రేణిగుంట మండలం కరకంబాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర వన్నె కుల డైరెక్టర్ తేజోవతి, బీసీ నాయకులు బీడీ బాలాజీ ఆధ్వర్యంలో విద్యార్థుల భవిష్యత్తు, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టారు. 'నషా ముక్త్ భారత్ అభియాన్'లో భాగంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో బృహత్ వృక్షారోహణ కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటంతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని తేజోవతి సూచించారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం సమాజ హిత కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించారు.

## అంబేద్కర్ భవనాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవాలి

### ఎంఆర్‌పీఎస్, బహుజన సేన డిమాండ్





**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 08:**
కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని సామగుట్టపల్లి వద్ద ఉన్న డా. బి.ఆర్. అంబేద్కర్ భవనాన్ని నామమాత్రంగా కాకుండా పూర్తిస్థాయిలో ప్రజల వినియోగంలోకి తీసుకురావాలని ఎంఆర్‌పీఎస్, బహుజన సేన నాయకులు డిమాండ్ చేశారు. భవనం పరిసరాల్లో పెరిగిన ముళ్లకంపలు, పిచ్చిమొక్కలను తొలగించడంతో పాటు విద్యుత్ సౌకర్యం, ఫోకస్ లైట్, కుర్చీలు, టేబుల్ తదితర కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ మేరకు మాజీ ఎంఆర్‌పీఎస్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఎంపీ ప్రకాష్, బహుజన సేన కుప్పం నియోజకవర్గ ఇన్‌చార్జి మహేష్ ఈ నెల 5న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రాజును కలిసి వినతిపత్రం సమర్పించారు. స్పందించిన కమిషనర్ భవనం పరిసరాల్లోని ముళ్లకంపలు, పిచ్చిమొక్కలను తొలగించే చర్యలు చేపట్టడంతో నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ భవనాన్ని దళితులు, గిరిజనులు, బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా, ప్రజా సమావేశాలు, సామాజిక కార్యక్రమాలకు ఉపయోగపడే కేంద్రంగా తీర్చిదిద్దాలని వారు కోరారు.

## రాళ్లబూదుగూరులో డ్వాక్రా మహిళలకు నాటుకోళ్ల పంపిణీ



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 08:**
రాళ్లబూదుగూరు వెలుగు కార్యాలయంలో గురువారం డ్వాక్రా సంఘాల మహిళలకు నాటుకోళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెస్కో డైరెక్టర్ ఎస్.బసవరాజు పాల్గొని మహిళలకు నాటుకోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్వాక్రా మహిళలు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. నాటుకోళ్ల పెంపకం ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో వెలుగు సమాఖ్య లీడర్లు గాయత్రి, సంగీత, సమాఖ్య సిబ్బంది,డ్వాక్రా సంఘాల సభ్యులు, నాయకులు జయరామి, ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 08:**
బాల్య వివాహాల నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం చిత్తూరు జిల్లా పరిషత్ ఎన్‌టీఆర్ సమావేశ భవనంలో టీనేజ్ గర్భధారణలు, వాటి పర్యవసానాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 6వ తరగతి నుంచే విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. డ్రాపౌట్ అవుతున్న బాలికలపై ప్రత్యేక దృష్టి సారించి, బాల్య వివాహాల వైపు వెళ్లకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల సమావేశాల్లోనూ బాల్య వివాహాల నివారణను అజెండాగా చేర్చాలని తెలిపారు. తక్కువ బరువున్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా వైద్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖలు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టాన్ని ఉల్లంఘించిన వారికి రెండేళ్ల వరకు కారాగార శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు.డీఎంహెచ్‌ఓ డా.నాగ శశిభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 12,045 మంది గర్భిణుల నమోదు జరగగా, వారిలో సుమారు 1,283 మంది టీనేజ్ గర్భిణులు ఉన్నట్లు తెలిపారు. టీనేజ్ గర్భధారణల నివారణకు గ్రామస్థాయి నుంచి విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మల్లానూరు, శాంతిపురం, రాళ్లబూదుగూరు, మాజీనేపల్లి, కంగుంది, బైరెడ్డిపల్లి ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి అవసరమని పేర్కొన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ట్రైనింగ్ కలెక్టర్ వెంకటేష్‌తో పాటు సీడీపీఓలు, తహసీల్దార్లు, ఎంఈఓలు, ఎంపీడీవోలు, పోలీసు, రెవెన్యూ, వైద్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రీసర్వే పారదర్శకంగా చేపట్టాలి

### 31నాటికి ఆరో విడత పూర్తి చేయాలి: జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్



**పలమనేరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 08:**
భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా, నాణ్యతతో పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం పలమనేరు ఆర్డీఓ కార్యాలయంలో పలమనేరు, కుప్పం డివిజన్లలో రీసర్వే ఆరో విడత పనులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ పాత రికార్డులను క్షేత్రస్థాయి వివరాలతో సరిపోల్చి కచ్చితమైన రికార్డులు రూపొందించాలని సూచించారు. రీసర్వే ద్వారా ఎవరి భూమి తగ్గడం, పెరగడం జరగదని, భూ వివరాలు స్పష్టంగా నమోదు చేయడమే లక్ష్యమని తెలిపారు. గ్రౌండ్ ట్రూతింగ్ పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, రీసర్వే ఆరో విడతను డిసెంబర్ 31,2026 నాటికి పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పనులు మందకొడిగా సాగుతున్న ప్రాంతాలను గుర్తించి వేగం పెంచాలని, సిబ్బంది కొరత ఉన్నచోట డిప్యూటేషన్‌పై సిబ్బందిని కేటాయించి పనులకు ఆటంకం లేకుండా చూడాలని సూచించారు. పలమనేరు, కుప్పం డివిజన్ల పరిధిలో రీసర్వే జరుగుతున్న 44 గ్రామాల పనుల పురోగతి, సమస్యలను అధికారులు జేసీకి వివరించారు. సమావేశంలో ట్రైనింగ్ కలెక్టర్ వెంకటేష్,ఆర్డీఓ భవాని,సర్వే ఏడీ పుల్లయ్య, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, విలేజ్ సర్వేయర్లు, వీఆర్వోలు,మండల సర్వేయర్లు,ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఐఐ భాగస్వామ్య సదస్సు కర్టెన్ రైజర్‌లో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 08:**
న్యూఢిల్లీలో గురువారం నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సు-2026 కర్టెన్ రైజర్ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ, టీడీపీ పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, పొలిట్‌బ్యూరో సభ్యుడు దగ్గుమళ్ల ప్రసాదరావు పాల్గొన్నారు. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశంలో పెట్టుబడులు, పారిశ్రామికాభివృద్ధి, వాణిజ్య అవకాశాలను పెంపొందించే అంశాలపై సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహణకు సంబంధించిన కార్యక్రమాల్లో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు భాగస్వామ్యమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, పారిశ్రామిక రంగ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై సదస్సులో చర్చించినట్లు తెలిపారు.

## అటవీవన్యప్రాణుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకం

### అక్రమ ఆక్రమణలకు అడ్డుకట్ట.

**ములుగు :** అటవీ, వన్యప్రాణుల సంరక్షణలో ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, మేధావులు, రాజకీయ నాయకులు, మీడియా ప్రతినిధులు చురుకైన భాగస్వామ్యం కావాలని అటవీశాఖ అధికారులు పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలంటే అడవులను, వన్యప్రాణులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ములుగు జిల్లా విస్తారమైన అటవీ ప్రాంతానికి ప్రసిద్ధి చెందిందని, జిల్లాలో సుమారు 87 శాతం మేర అటవీ ప్రాంతం ఉన్న నేపథ్యంలో ములుగును అడవుల జిల్లాగా పిలవడం సముచితమని అధికారులు తెలిపారు. అడవుల కారణంగానే ఈ ప్రాంతంలో ప్రకృతి సమతుల్యత, వర్షపాతం, సహజ సౌందర్యం కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.అటవీ సంపద, సహజవనరులు, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలతో ముడిపడిన ప్రాంతంగా ఏటూరునాగారం ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. గిరిజన కుంభమేళా, పర్యాటక ప్రాంతాలు, వన్యప్రాణుల అభయారణ్యాలు, సహజ సౌందర్యం కారణంగా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తున్నారని పేర్కొన్నారు.అక్రమ అటవీ ఆక్రమణలపై చర్యలుగత కొంతకాలంగా అటవీ ప్రాంతాల్లో జరిగిన అక్రమ ఆక్రమణలను గుర్తించి అటవీశాఖ చర్యలు చేపట్టిందని అధికారులు తెలిపారు. సుమారు 20,050 హెక్టార్ల మేర నష్టపోయిన అటవీ భూములను తిరిగి అటవీశాఖ ఆధీనంలోకి తీసుకునే చర్యలు చేపట్టినట్లు వివరించారు.అటవీ భూముల సంరక్షణలో భాగంగా కందకాలు తవ్వడం, రక్షణ చర్యలు చేపట్టడం జరిగిందని, రానున్న కాలంలో సుమారు 650 హెక్టార్లలో అటవీకరణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అడవులు క్రమంగా వెనక్కి వెళ్లకుండా వాటి విస్తీర్ణాన్ని పెంచే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.వేటగాళ్ల నుంచి రక్షకులుగా మార్పువన్యప్రాణులను వేటాడటం నేరమనే విషయంపై స్థానిక ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. వేటకు ఉపయోగించే పరికరాలు, పనిముట్లను స్వాధీనం చేసుకునే చర్యలతో పాటు వేటగాళ్లకు అవగాహన కల్పించి వారిని వన్యప్రాణుల సంరక్షకులుగా మార్చే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు.గత సంవత్సరంతో పోలిస్తే వేటకు సంబంధించిన పరికరాలు గణనీయంగా తగ్గాయని, దీనికి ప్రజలు, మీడియా అందించిన సహకారం ప్రధాన కారణమని అధికారులు పేర్కొన్నారు. రానున్న వన్యప్రాణుల వారోత్సవాల నాటికి వేటకు సంబంధించిన పరికరాలు పూర్తిగా కనిపించని స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.

## 2030 నాటికి టీ బీ రహిత దేశంగా మార్చాలి ఎమ్మెల్యే గండ్ర.

**జయశంకర్ భూపాలపల్లి.** 2030 నాటికి దేశాన్ని టీబీ రహితంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టీబీ రహిత గ్రామ పంచాయతీల సన్మానం, జోష్ బృందాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ముప్పు ఉన్న గ్రామాలను గుర్తించి మొబైల్ ఎక్స్‌రే వాహనాల ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

Edited Printed Published & Owned by K.L.Krishnam Raju. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 19/86-1, Jaya prakash Road, Kuppam, Chittoor District, Andhra pradesh. EDITOR K L KRISHNAM RAJU, RNI. NO. APTEL/2023/86143, Cell : 9440815774